www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక -245 ఆదివారం 17 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# మహారాష్ట్రలోనూ ఐదు గ్యారంటీలు

- హైదరాబాద్‌లో మీకు అన్నగా ఉంటా
- సిఎం షిండే, అజిత్ పవార్ గుజరాత్ గులాములుగా మారారు
- బిజెపి పాలిత రాష్ట్రాల్లో రుణమాఫీ అమలైందా?
- ఏడాదిలోనే 50వేల ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం ఉందా?
- అధికారంలోకి వస్తే మహారాష్ట్రలోనూ
- ఎంవిఎ కూటమి ఐదు గ్యారంటీలు అమలు చేస్తుంది
- మహారాష్ట్ర ఎన్నికల ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారం

2లో.



# నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

- రెండు రోజుల పాటు 3 పరీక్షల నిర్వహణ
- రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల ఏర్పాటు
- పరీక్షలకు హాజరుకానున్న 5.36 లక్షల అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు



హైదరాబాద్,ప్రజావినికిడి,

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-3 పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 17, 18 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఏర్పాట్లు పూర్తి చేసింది. మొదటి రోజు రెండు పరీక్షలు, రెండో రోజు ఒక పరీక్షలు నిర్వహిస్తారు. 17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పేపర్-3 పరీక్ష 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది.రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. మిగతా 2లో.



# లగచర్ల ఘటనలో మహిళలపై అత్యాచారం

ఎస్సీ,ఎస్టీ కమిషన్‌కు బిఆర్ఎస్ ఫిర్యాదు

ఇలాంటి ఘటనలు సహించబోమన్న ఛైర్మన్

హైదరాబాద్,నవంబర్ 16:ప్రజావినికిడి,

సీఎం రేవంత్ రెడ్డి పాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన అని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. లగచర్లలో రైతులు దాడులు చేశారన్న నెపంతో పోలీసులు అక్కడి మహిళలపై లైంగిక దాడులకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు విమర్శించారు. బాధిత మహిళలతో కలిసి శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు తమపై పోలీసులు దాడికి పాల్పడ్డారని కమిషన్‌కు వివరించారు. రైతులు దాడులు చేశారనే కారణంతో అర్ధరాత్రి ఇంటిపైకి వచ్చి బూతులు తిట్టారని.. వేధించారని చెబుతూ ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా 2లో.

# మెట్రో రెండోదశ భూసేకరణకు గ్రీన్‌సిగ్నల్

- ఎంజిబిఎస్ నుంచిచాంద్రాయణగుట్ట వరకు
- 200 ఆస్తులకుసంబంధించిన డిక్లరేషన్
- పాతబస్తీలోమొదలుకానున్నమెట్రోరైలు పనులు
- జనవరిలో ముహూర్తం

2లో.





2లో.

## అబద్ధపు హామీ నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచుతున్న రేవంత్

అనేక కోర్రీలతో బోనస్‌కు దుమ్మా

జాగో తెలంగాణ అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్




# సనాతన ధర్మాన్ని కాపాడే ప్రభుత్వాలు రావాలి

మహారాష్ట్ర నుంచి విచ్ఛిన్నకర శక్తులను తరిమికొట్టండి

దేశ సమగ్రాభివృద్ధిలో మహారాష్ట్ర పాత్ర కీలకం ● అభివృద్ధికి మహాయుతి గెలుపు ఆవశ్యం ● ఓట్లు అడగడానికే రాలేదు..

న్యాయం కోసం నిలబడాలని వచ్చా

మహారాష్ట్ర ఎన్నికల ప్రచార సభల్లో పవన్ కల్యాణ్



మహారాష్ట్ర/ నవంబర్ 16ప్రజావినికిడి:

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మహారాష్ట్రలో ఎన్డీయే అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మహారాష్ట్రలోని డెగ్లూరులో జరిగిన ఎన్నికల సభలో పవన్ కల్యాణ్ మరాఠీలో ప్రసంగించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి. జై భవానీ, జై శివాజీ, జై మహారాష్ట్ర అంటూ ప్రసంగం ప్రారంభించారు. మిగతాది 2లో...

# మహారాష్ట్రలోనూ ఐదు గ్యారంటీలు

హైదరాబాద్,నవంబర్ 16:ప్రజావినికిడి,

ప్రవీణ్‌ను గెలిపి స్తే మీకు ఇక్కడ ఒక అన్న హైదరాబాద్‌లో మ రో అన్నగా తానుఉంటానన్నారు.మీరంతా మా సోదరులు.. ఎందుకంటే మనమంతా ఒకప్పు డు హైదరాబాద్ సంస్థానానికి చెందిన వా ళ్లమే.రాష్ట్రాలు వేరైనా మనమంతాఒకే కు టుం బం. మనమంతా కలికట్టుగా ముందుకు నడవాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికల్లో సుభా ష్ బావూను గెలిపించండి. ఛత్రపతి శివాజీ గు రించి మనం పుస్తకాల్లో చదువుకున్నాం. రా జ్యాంగాన్ని రచించిన అంబేద్కర్, బడుగుల ఆశాజ్యోతి పూలే ఈ గడ్డపై పుట్టినవారే. దేశంలో ఉన్న ఆరు మహానగరాలు.. ఢిల్లీ, బెంగళూర్, చెన్నై, కలకత్తా, హైదరాబాద్ లో బీజేపీకి స్థానం లేదు. ముంబైలో కూడా బీజేపీకి స్థానం ఉండబోదు.. ముంబై నగరం మహావికాస్ అగాడీతో ఉంటుంది. ఏక్ నాథ్ షిండే, అజిత్ పవార్ గుజరాత్ గులాంలు గా మారినందున ఇలాంటి వెన్నుపోటు దారులకు బుద్ధి చెప్పాలన్నారు. ముంబాయిని దోచుకోవడానికే గుజరాత్ నుంచి ప్రధాని, అదానీ వస్తున్నారని, రైతులు బాగుంటునే రాష్ట్రం బాగుంటుందన్నారు.అందుకే మేం 25 రోజుల్లోనే 18వేల కోట్లు ఖర్చు చేసి రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశామని, తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని నిరూపించామని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగ నియామకాలు పూర్తి చేశామని, ఈ వేదికగా ప్రధానికి నేను సవాల్ విసురుతున్నా..గుజరాత్ లో ఏడాదిలో 50వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. తెలంగాణలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. ఇప్పటి వరకు 1కోటి 10లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారు. రూ.500 లకే వంటగ్యాస్ సిలిండర్ అందించి ఆడబిడ్డలను ఆదుకున్నాం. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్ అందించాం. ఇప్పటి వరకు 25 లక్షల కుటుంబాలు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని, తెలంగాణలో ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. మహారాష్ట్రలోనూ మహావికాస్ అగాడీ కూటమి అధికారంలోకి రాగానే 5 గ్యారంటీలను అమలు చేస్తుందని, ఎన్నికలు వస్తుంటాయ్.. పోతుంటాయ్..ఇప్పుడు మహారాష్ట్రలో జరిగేవి ఎన్నికలు కావు%ొ%ఇది ఒక పోరాటం అన్నారు. ఈ పోరాటంలో కూటమిని గెలిపించేందుకు ప్రతీ కార్యకర్త ఒక వీరుడుగా మారాలని పిలుపునిచ్చారు.

**మహారాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి వాహనం తనిఖీ :** చంద్రపూర్ నియోజకవర్గం గుగూస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు వెళ్తున్న క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న వాహనాన్ని మహారాష్ట్ర ఎన్నికల అధికారులు, పోలీసులు తనిఖీ చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో రెండు రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు సమాచారం. మహారాష్ట్రంలోని నయగావ్, భోకర్, షోలాపూర్ నియోజక వర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. అనంతరం అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్‌కు తిరిగి రానున్నట్లు తెలుస్తోంది. కాగా ఈ నెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయతి, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. దీంతో అధికార ఎన్డీయే, విపక్ష ఇండియా కూటమి గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నాయి.

# లగచర్ల ఘటనలో మహిళలపై అత్యాచారం

**(మొదటి పేజి తరువాయి)**

తమపై దాడి చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషన్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ కోసం గిరిజనులపై దురహంకారంతో వ్యవహరిస్తూ వారి భూములు లాక్కుకుంటారని మండిపడ్డారు. సొంత నియోజకవర్గంలో రైతులను మెప్పించడంలో వైఫల్యం చెందిన ముఖ్యమంత్రి... ఈ రాష్ట్ర ప్రజలను ఏ విధంగా మెప్పిస్తాడో చెప్పాలన్నారు. రేవంత్ సీఎం అయితే మాకు లాభం జరుగుతుందని గిరిజనులు అనుకుంటే వారి పొట్టకొడుతున్నాడని విమర్శించారు. ఫార్మా కంపెనీ కారణంగా కాలుష్యంతో జీవితాలు ఆగమవుతాయని లగచర్లలో చిన్న పిల్లలు కూడా చెబుతున్నారని.. ఈ రేవంత్ రెడ్డికి మాత్రం ఎందుకు సోయి లేదో చెప్పాలన్నారు. 'కడుపు కాలి తిరగబడితే వారిపై నాన్ బెయిల్ కేసులు పెట్టడమేంటని అన్నారు. లగచర్లలో నిజానికి ఎస్సీ, ఎస్టీలపైనే దాడి జరిగిందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులు దాడులు చేశారన్న నెపంతో మహిళలపై పోలీసులు అసభ్యకంగా ప్రవర్తించారని మండిపడ్డారు. వెంటనే ఆ పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులతో పాటు అత్యాచార కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రజలకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉందని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ మహిళాపై చేస్తున్న దమనకాండను రాష్ట్ర ప్రజానీకమంతా గమనిస్తోందన్నారు. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి న్యాయం చేయాలని కమిషన్‌ను కోరామని ఆయన చెప్పారు.

ఎస్సీ, ఎస్టీ మహిళలపై దాడులను నియంత్రించే విషయంలో కమిషన్ కఠినంగా వ్యవహరిస్తుందని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చెప్పారు. అత్యాచార ఆరోపణలకు సంబంధించి విచారణ జరుపుతామన్నారు. త్వరలోనే లగచర్లలో కమిషన్ పర్యటిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోమని గట్టిగా చెప్పారు. ఫార్మా కంపెనీ కారణంగా భూములు కోల్పోతున్న గ్రామస్థులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కమిషన్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, అనిల్ జాదవ్, నాయకులు, జాన్సన్ నాయక్, రూప్ సింగ్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలున్నారు.

# సనాతన ధర్మాన్ని కాపాడే ప్రభుత్వాలు రావాలి

**(మొదటి పేజి తరువాయి)**

తాను ఇక్కడికి ఓట్లు అడిగేందుకు రాలేదని, మరాఠా వీరులకు నివాళి అర్పించడానికి వచ్చానని పవన్ తెలిపారు. మరాఠా యోధుల పోరాటాన్ని గుర్తుచేసుకోవడానికి, శివాజీ మహరాజ్ పరిపాలనను, స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని గుర్తుచేసుకోవడానికి వచ్చానని వివరించారు. స్వరాజ్యం అర్థం తెలిపిన నేల, అంబేద్కర్ జన్మించిన నేలపై నివాళులు అర్పించేందుకు వచ్చానని పేర్కొన్నారు. "గత పదేళ్లుగా నేను ఎన్డీయేతో కలిసి ఉన్నాను. బాలాసాహెబ్ ఠాక్రే మరణించినప్పుడు నివాళులు అర్పించిన వ్యక్తిని నేను. శివసేన వ్యవస్థాపకుడు, హిందూ హృదయ సామ్రాట్ బాలా సాహెబ్ ఠాక్రే నుంచి ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదాన్ని నేర్చుకున్నాను. అయితే, ఆయన జీవించి ఉన్నప్పుడు ఆయనను కలవలేకపోయాను. ఏ విషయంపై అయినా అధికారంతో సంబంధం లేకుండా పోరాటం చేయడం ఆయన నుంచి నేర్చుకున్నాను. ఇక, ఎన్డీయే ప్రభుత్వం



విషయానికొస్తే... ఎన్డీయే హయాంలో డెగ్లూరులో ఎంతో అభివృద్ధి జరుగుతోంది. ప్రతి ఇంటికీ తాగునీటి సౌకర్యం, పోలీస్ స్టేషన్, హేమద్వంతి ఆలయ అభివృద్ధి జరుగుతోంది. అభివృద్ధి కొనసాగాలంటే ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజల సహకారం కావాలి. డెగ్లూర్ అసెంబ్లీ అభ్యర్థిగా ఎన్డీయే సభ్యుడి విజయం ఎంతో అవసరం. మనం సనాతన ధర్మం కోసం నిలబడాల్సిన అవసరం ఉంది. సినిమాల్లో గొడవలు పెట్టుకోవడం, పోరాటాలు చేయడం ఎంతో ఈజీ. కానీ రియల్ లైఫ్ లో ధర్మ పోరాటాలు చేయడం ఎంతో కష్టం. మనం సనాతన ధర్మం కోసం పోరాడాలి, నిలబడాలి. మనం మతాలుగా విడిపోయినా సెక్యులర్ దేశంగా అవతరించాం. సనాతన ధర్మం కోసం పనిచేద్దాం. మనం ధైర్యంగా ఉంటే ఎవరు తల్వార్ పట్టుకుని వచ్చినా మనల్ని ఏమీ చేయలేరు" అని పవన్ స్పష్టం చేశారు. అంతకుముందు, మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్ ప్రసంగిస్తూ... ఇవాళ డెగ్లూరుకు వచ్చింది పవన్ కల్యాణ్ కాదు... ఆంధీ కల్యాణ్ (తుపాను కల్యాణ్) అని అభివర్ణించారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలిచాక... పవన్ ఢిల్లీ వెళ్లారు. ఆ సమయంలోనే ప్రధాని మోదీ మొదటిసారిగా పవన్ ను ఆంధీ (తుపాను) అని అభివర్ణించారు. ఇప్పుడు అశోక్ చవాన్ కూడా అదే ప్రస్తావించారు.ఇక, డెగ్లూరు సభలో ఏపీ ఆరోగ్య మంత్రి సత్యకుమార్ ప్రసంగిస్తూ... ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గురించి ప్రధాని మోదీ పార్లమెంటులో కూడా చెప్పారని, పవన్ ఆలోచన ఏపీలో 175 సీట్లలో 164 సీట్లు గెలిచేలా చేసిందని కొనియాడారు.

# కిషన్ రెడ్డి తెలంగాన బిడ్డేనా?

## డీఎన్ఏ పరీక్ష చేయించుకుంటే మంచిది

## మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,నవంబర్ 16:ప్రజావినికిడి,

కిషన్ రెడ్డి తెలంగాన బిడ్డేనా? ...డిఎన్ఏ పరీక్ష చేయించుకుంటే మంచిది అంటూ మంత్రి పొన్నం ప్రభాక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వరంగల్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి నువ్వు తెలంగాణ బిడ్డవేనా.. ఒకసారి డీఎన్ఏ పరీక్ష చేసుకో అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డి పిలుపునిచ్చిన ఒక రోజు మూసీ నిద్ర కార్యక్రమంపైన మంత్రి పొన్నం ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ డైరెక్షన్ మేరకే కిషన్ రెడ్డి మూసీ నిద్ర చేస్తున్నారని.. మూసీ నిద్ర కాదు ముందు మీ మొద్దు నిద్ర వీడండని ఎద్దేవా చేశారు. మూసీ కాలువ వాసన చూసిన తర్వాతైనా దైవ సాక్షిగా వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రం నుండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకొచ్చే శక్తి నీకు లేదని కిషన్ రెడ్డిని విమర్శించారు. కలెక్టర్?ను కొట్టిన వారిని సమర్థించిన నువ్వు కేంద్ర మంత్రిగా అర్హుడివా అంటూ నిలదీశారు. ఒక ఐఏఎస్ అధికారిపై దాడి జరిగితే కేంద్రమంత్రిగా ఖండించక



పోగా సమర్థించడం బాధాకరమని అన్నారు. అధికారులను కొట్టినోన్ని.. కొట్టిచ్చినోన్ని వదిలే ప్రసక్తే లేదని స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు పొన్నం. హైడ్రా, మూసీ, అధికారులపై దాడి ఘటనపై అసలు బీజేపీ స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీగా నువ్వేం చేశావ్.. నేనేం చేశానో దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు.

## నేటి నుండి గ్రూప్-3 పరీక్షలు..

**(మొదటి పేజి తరువాయి)**

రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో జరిగే గ్రూప్-3 పరీక్షలకు 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇప్పటికే 80 శాతం మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని టీజీపీఎస్సీ తెలిపింది. వివిధ ప్రభుత్వ శాఖల్లో మొత్తం 1,388 గ్రూప్-3 పోస్టుల భర్తీకి డిసెంబర్ 2022లో నోటిఫికేషన్ విడుదలైంది.రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-3 పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించింది. పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, ఎస్పీలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని టీజీపీఎస్సీ కార్యాలయానికి అనుసంధానం చేసి నేరుగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు. గ్రూప్-3 అభ్యర్థులను పరీక్ష సమయానికి గంటన్నర ముందుగా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రానికి కనీసం గంట ముందుగా చేరుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే సెంటర్ల గేట్లను మూసివేస్తామని.. నిమిషం ఆలస్యమైనా అనుమతించమని స్పష్టం చేశారు. ఉద్యోగాల తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు మరియు ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచుకోవాలని %uపూజ% సూచించింది. డూప్లికేట్ హాల్ టిక్కెట్లు జారీ చేయబడవు.

# మెట్రో రెండోదశ భూసేకరణకు గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్,నవంబర్ 16:ప్రజావినికిడి,

: హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్ 2 భూ సేకరణకు ప్రభుత్వం గ్రీన్ సి గ్నల్ ఇచ్చింది. మహాత్మాగాంధీ బస్ స్టేషన్ నుంచి –చాంద్రాయణగుట్ట వరకు చేపడుతున్న 7.5కి లోమీటర్ల మెట్రో రైలు మార్గానికి కావాల్సిన భూ సేకరణ డిక్లరేషన్ కు హైదరాబాద్ కలెక్టర్ అనుదీ ప్ దురిషెట్టి శనివారం ఆమోదం తెలిపారు. దీంతో హైదరాబాద్ పాతనగరంలో మెట్రో రైలు పనులు ప్రారంభం కానున్నాయి. హైదరాబాద్ మెట్రో సంస్థ ఇప్పటికే భూసేకరణ కోసం నోటీసులు ఇచ్చింది. ఈ రూట్లో రోడ్డు విస్తరణ, స్టేషన్ల నిర్మాణానికి కీలకంగా మారిన ఆస్తుల సేకరణ చేపట్టనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన మెట్రో ఫేజ్ 2 కారిడార్ ఎంజీబీఎస్ నుంచి చంద్రాయణ్ గుట్ట మార్గంలో 200 ఆస్తులకు సంబంధించిన డిక్లరేషన్ ఆమోదించారు.కొత్త సంవత్సరం జనవరిలో మెట్రో రైలు పనులు ప్రారంభం కానున్నాయి. మెట్రో రెండో దశ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ. 24,269 కోట్లు. అందులో 30 శాతం అంటే రూ.7,313 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం, 18 శాతం అంటే రూ. 4,230 కోట్లు కేంద్ర ప్రభుత్వం వెచ్చించనుంది. 52 శాతం నిధులను రుణాలతో పాటు పిపిపి విధానంలో సమకూర్చుకునేలా ప్రభుత్వం డిపిఆర్ సిద్ధం చేసి ఆమోదం తెలిపింది. రెండో దశలో ప్రభుత్వం ఐదు కొత్త కారిడార్లు ప్రతిపాదించింది. నాలుగో కారిడార్ నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకు (36.8 కి.మీ), ఐదో కారిడార్ రాయదుర్గ్ నుంచి కోకాపేట్ నియోపొలిస్ వరకు (11.6 కి.మీ), ఆరో కారిడార్ ఎంజిబిఎస్ నుంచి చాంద్రాయన్ గుట్ట వరకు (7.5 కి.మీ), ఏడో కారిడార్ మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు (13.4 కి.మీ), ఎనిమిదో కారిడార్ ఎల్‌బినగర్ నుంచి హయత్ నగర్ వరకు (7.1 కి.మీ.). ప్రస్తుతం మెట్రోలో రోజుకు దాదాపు 5 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. రెండో దశ మెట్రో రైల్ అందుబాటులోకి వస్తే సిటీలో రోజుకు మరో 8 లక్షల మంది ప్రయాణించే అవకాశం ఉంది.

## అబద్ధపు హామీ నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచుతున్న రేవంత్

హైదరాబాద్,నవంబర్ 16:ప్రజావినికిడి, అబద్ధపు హామీలు నమ్మి ఓట్లేస్తే రైతులను నట్టేట సీఎం రేవంత్‌రెడ్డి ముంచుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. సన్నాలకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడేమో అనేక కొర్రీల పేరుతో దుమ్మా కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. 420 హామీల కాంగ్రెస్ పాలనో రైతుభరోసా రూ.15 వేలు రాలేదని, రూ.2 లక్షల రుణమాఫీ కాలేదని, 24 గంటల ఉచిత కరెంటు మాయమైందని విమర్శించారు. పంటల కొనుగోళ్లు చెయ్యలేదని, వరి ధాన్యం క్వింటాలుకు బోనస్ రూ.500 ఇయ్యలేదన్నారు. జాగో తెలంగాణ అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'శేలు దప్పినోడు శేను వెద్తె వడగండ్ల వానొచ్చి పోయిందని. 420 హామీల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రూ.15 వేలు రాకపాయె. రుణమాఫీ రూ.2 లక్షలు కాకపాయె. 24 గంటల ఉచిత కరంటు మాయమాయె. పంటల కొనుగోళ్లు చెయ్యకపాయె. వరి ధాన్యం క్వింటాలుకు బోనస్ రూ.500 ఇయ్యకపాయె. అబద్ధపు హామీలు నమ్మి ఓట్లేస్తే భస్మాసుర హస్తం కాటేస్తుంది.. జాగో తెలంగాణ' అంటూ ట్వీట్ చేశారు.

## లగచర్ల ఘనటలో మరో ఎనిమిది మంది అరెస్టు

హైదరాబాద్,నవంబర్ 16:ప్రజావినికిడి,లగచర్ల దాడి ఘటనలో ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా 17 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తాజాగా మరో ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిని కొడంగల్ పోలీస్టేషన్ నుంచి పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరందరిని సాయంత్రం వరకు రిమాండ్ చేసే అవకాశం ఉంది. మరికొందరి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఫార్మా ఇండస్ట్రియల్ కారిడార్ (క్లస్టర్) ఏర్పాటుకు భూసేకరణలో భాగంగా ఈనెల 11న ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూరు సబ్-కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విజయకుమార్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డిపై రైతులు, గ్రామస్థులు రాళ్లు, కర్రలతో దాడులు చేసిన విషయం తెలిసిందే.

## శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు




హైదరాబాద్,నవంబర్ 16:ప్రజావినికిడి, శంషాబాద్ విమానాశ్రయంలో విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్ వెళ్లాల్సిన విమానం గేటు వద్దకు రాగానే బాంబు ఉందంటూ ఓ ప్రయాణికుడు అలజడి సృష్టించాడు. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో విమానంలో 136 మంది ప్రయాణికులు ఉన్నారు. విమానాన్ని ఐసోలేషన్ ప్రాంత్రానికి తీసుకెళ్లి తనిఖీలు చేశారు. ఎలాంటి బాంబూ లేదని తేల్చారు. గత కొన్నిరోజులుగా విమానాలకు నఖిలీ బాంబు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం నాగ్‌పూర్ విమానానికి కూడా బెదిరింపు వచ్చింది. అయితే అది ఉత్తదేనని నిర్ధారించారు. ఈ నెల 14న ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడం అలజడి సృష్టించింది. గుర్తు తెలియని వ్యక్తి సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశాడు. ముంబై నుంచి అజర్‌బైజాన్‌కు వెళ్తున్న విమానంలో మహమ్మద్ అనే వ్యక్తి బాంబులను తీసుకెళ్తున్నాడని హెచ్చరించాడు. దీంతో సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో తనిఖీలు నిర్వహించగా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈ నేపథ్యంలో బెదింపులకు పాల్పడే వ్యక్తులపై విమాన ప్రయాణ నిషేధం విధించాలని పౌర విమానయాన శాఖ ఆలోచిస్తున్నది.

## ఫోన్‌ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం

### విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

హైదరాబాద్,నవంబర్ 16:ప్రజావినికిడి,



ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయన్ను విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయనకు ఇటీవల పోలీసులు నోటీసులు అందజేశారు. ఇప్పటికే ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను పోలీసులు విచారించారు. ఇప్పటికే అరెస్ట్ అయిన నలుగురి చరవాణులను పోలీసులు విశ్లేషించారు. నిందితుల చరవాణుల్లో కాల్ డేటా ఆధారంగా రాజకీయ నేతలకు నోటీసులు ఇస్తున్నారు. జైపాల్ యాదవ్ స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేయనున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 17 నవంబర్ 2024



# గాయత్రి నగర్ శ్రీ చైతన్య లో నాసా కిట్ల పంపిణీ..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్): శ్రీ చైతన్య పాఠశాల గాయత్రీ నగర్ బ్రాంచ్ లో శనివారం విద్యార్థిని విద్యార్థులకు నాసా కిట్లను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సైంటిస్టు శ్రీ టి ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు శాస్త్ర సాంకేతిక మరియు టెక్నాలజీ రంగాల్లో కూడా బోధన ఉండాలన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ సాయి గీతా మాట్లాడుతూ,ఒక దేశం అభివృద్ధి చెందాలంటే మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా టెక్నాలజీలో మార్పు తేవాలని శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో దిల్సుక్నగర్ జోన్ ఏజీఎం సతీష్,ఆర్ఐ రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్ రఘు వంశి,డీన్ నవీన్,ఏవో భాస్కర్,నాసా ఇంచార్జ్ శ్రీ ప్రియ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రుల ఎమ్మెల్యేల కు మొదట వారికి కులగణన సర్వే చేయండి

## :సిపిఎం పార్టీ నాయకులు..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):రాష్ట్రం లో జరిగే కులగణన సర్వే లో ఏమ్మెల్యే యంపిలు ప్రజా ప్రదీనితులు ముందుగా వాళ్లు సర్వే చేయించిన తరువాతే ప్రజల సర్వే చేయాలి సిపియం ఆర్ కే పురం డివిజన్ యన్ టి ఆర్ నగర్ సిపియం పార్టీ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ లో జరిగే ఇంటి ఇంటి సర్వే లో భాగంగా సిపియం పార్టీ సరూర్ నగర్ సర్కిల్ కార్యవర్గ సభ్యులు కట్ట శ్రీనివాస్ యం. గోపినాయక్ లు మాట్లాడుతూ, ముందుగాఎమ్మెల్యే యంపిలు ప్రజా ప్రతినిధులు వారు సర్వే చేయించి మీడియా ముందు వల్ల ఆస్తుల వివరాలు మొత్తం సర్వే చేసుకున్న తరువాతనే తెలంగాణ లో ఇంటిటీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాలకు 6 రకాల హామీలు ఇచ్చింది ఈ హామీలు సక్రమంగా అమలు చేయాలని విమర్శించారు.ఈ కార్యక్రమంలో వెంకన్న వినోద్ ముస్తఫా చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ కరాటే పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన కరాటే విద్యార్థి జోష్ణ

## జోష్ణకి శుభాకాంక్షలు తెలిపిన కరాటే మాస్టర్ సుదర్శన్



ప్రజావినికిడి,(రంగారెడ్డి): తెలంగాణ స్టేట్ లో రంగారెడ్డి జిల్లా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 2024 కరాట పోటీలలో మునగనూరు గ్రామానికి చెందిన బెస్ట్ కరాటే ఫైటర్గా నిలిచిన జోష్ణ అనంతరం జోష్ణ మాట్లాడుతూ మా మాస్టర్ సుదర్శన్ ఆధ్వర్యంలో ఈ పోటీల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఎన్నో మెలుకులతో ప్రతిభతో నాకు కరాటే నేర్పించారని తెలంగాణ రాష్ట్ర కరాటా పోటీలలో నాకు మొదటి బహుమతి రావడం చాలా సంతోషంగా ఉందని గతంలో కరాట పోటీల్లో బెంగళూరు ముంబై పూణే కలకత్తా విశాఖపట్నం కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచానని నాకు కరాట నేర్పించి నన్ను చక్కగా తీర్చిదిద్దారని మా మాస్టర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అనంతరం మాస్టర్ సుదర్శన్ మాట్లాడుతూ,మా కరాట విద్యార్థి జోష్ణ కరాట పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిందని ముందు ముందు రానున్న రోజులలో మలేషియా కరాటే పోటీలలో మా విద్యార్థులు పాల్గొంటారని ఇంకా పైకి ఎదగాలని వారి తల్లిదండ్రులకు జోష్ణకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని మాస్టర్ సుదర్శన్ తెలిపారు.ప్రతి తల్లిదండ్రులు కరాటేను ప్రోత్సహిస్తూ పిల్లల భవిష్యత్తుకు ముందుకు నడవాలని ఆత్మరక్షణ కోసం ధైర్యానికి మానసికంగా ఆరోగ్యానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.



# కొత్తపేట డివిజన్ లో 135 సర్వే నవంబర్ లో గల ప్రభుత్వ స్థలము కబ్జా..





ప్రజావినికిడి,(కొత్తపేట):
కొత్తపేట డివిజన్ పరిధిలోని వున్నటువంటి 135 సర్వే నవంబర్ గల ప్రభుత్వ స్థలము గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమణ చేయడం జరిగింది.వెంటనే ఈ ప్రభుత్వ స్థలాన్ని కపాడవలసిందిగా కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ జిల్లా కలెక్టర్ కు,అలాగే జాయింట్ కలెక్టర్ కు సమాచారం ఇవ్వడం జరిగింది.అలాగే డివిజన్ పరిధిలోని వున్నటువంటి ప్రభుత్వ స్థలను గుర్తించి ప్రభుత్వ స్థలముగా బోర్డును ఏర్పాటు చేసి చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు అలాగే జాయింట్ కలెక్టర్ ని కార్పొరేటర్ పవన్ కుమార్ కోరడంతో జాయింట్ కలెక్టర్ వెంటనే స్పందించి ఆర్డీవో కు ఆదేశాలు జారి చేయడం జరిగింది.ఆక్రమణ దారులను గుర్తించి వెంటనే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు.

# సిద్ధంతాలతో నిర్మాణమైన పార్టీ బీజేపీ..

## కష్టపడి పనిచేసే కార్యకర్తలనే పార్టీ గుర్తిస్తుంది.. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలకే ప్రాధాన్యత..

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్దన్ రెడ్డి..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
బీజేపీ సభ్యత్వ నమోదు అభియాన్ కార్యక్రమంలో భాగంగా నందిగామ మండల ప్రధాన కార్యదర్శి సత్యం అధ్యక్షతన బీజేపీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా
బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్దన్ రెడ్డి దేవల్లి అశోక్ గౌడ్,సుధాకర్ అప్ప, నర్సింహా యాదవ్,అరవింద్ చారి,జంగయ్య,మోహన్,శ్రీనివాస్ రెడ్డి ,శ్రీధర్ గౌడ్ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్దన్ రెడ్డి మాట్లాడుతూ, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని బీజేపీ లో కష్టపడి పని చేసే కార్యకర్తలను పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని,అదేవిదంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా పార్టీ కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.స్థానిక సమస్యలపై కార్యకర్తలు నిరంతరం ప్రశ్నించాలని అన్నారు.మహబూబ్ నగర్ పార్లమెంట్ లో షాద్ నగర్ నియోజకవర్గం నుండి మెంబర్షిప్ బాగా జరిగిందని,ఇందుకు కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.



కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చి నెరవేర్చడం లో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు.
అనేక హామీలు ఇచ్చి రైతులను, మహిళలనువిద్యార్థులను ,నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందని అన్నారు.
కాబట్టి దేశం లో అత్యధికమైన మెంబర్లుగా ఉన్న పార్టీ బీజేపీ అని,దేశ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమని అన్నారు.2047 వరకు అభివృద్ధి దేశం కోసం మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.
అన్ని పార్టీల కన్నా బీజేపీ భిన్నమైందని,



సిద్ధాంతాలతో నిర్మాణమైన పార్టీ బీజేపీ అని అన్నారు. రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమైన బీజేపీ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ గా ఆవిర్భవించిందని అన్నారు.క్రమ శిక్షణ నిబద్దత తో బీజేపీలో పని చేస్తే కార్యకర్తలను నాయకులుగా గుర్తించే పార్టీ బీజేపీ అని,కాబట్టి అందరూ నిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ,భరతమాత సేవలో కొనసాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదయ్య,రవి కుమార్,భాను, హేమంత్ నాయక్,నర్సింహా గౌడ్,అశోక్, ప్రశాంత్, ప్రభాకర్,కరుణాకర్ శంకరయ్య,రాములుమహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కలు స్వైర విహారం....


## చిన్నారిపై దాడి...

**- గుంపులుగా ఉన్న వీధి కుక్కలు ఒక్కసారిగా చిన్నారిపై దాడి..**

**-పాప కేకలు విని పాపను రక్షించిన స్థానికులు..**

**- చిన్నారుల, వృద్ధులపై పలుచోట్లలో దాడులు చేస్తున్న చోద్యం అధికారులు..**





ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): నవంబర్ 16,మైలార్ దేవుపల్లి లో కుక్కల గుంపు స్వైర విహారం చేస్తున్నాయి. మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురం ప్రాంతానికి చెందిన రఫీ, హైసా దంపతులు కూతురు గులాబ్షా శుక్రవారం పాఠశాలకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి ఇంటి ముందు ఆడుకుంటుండగా అక్కడే గుంపులుగా ఉన్న వీధి కుక్కలు ఒక్కసారిగా చిన్నారి గులాబ్షాపై దాడి చేశాయి.ఈ దాడిలో పాపకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు పేర్కొన్నారు. హుటాహుటిన చిన్నారిని ఆసుపత్రికి తరలించారు.బస్తీలలో వీధి కుక్కల స్వైర విహారం అధికమైందని అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిన్నారులు వృద్ధులపై పలుచోట్లలో దాడులు చేస్తున్న సంబంధిత అధికారులు సిబ్బంది చోద్యం చూస్తున్నారు. తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికుల ఆగ్రహం అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని విమర్శలు సర్కిల్ అధికారులు ఇకనైనా స్పందించివీధ కుక్కల సమస్య నుంచి తమ విముక్తి కల్పించాలని అధికారులను కోరుతున్న స్థానికులు కోరుతున్నారు.

## ఆటో టాక్సీ డ్రైవర్లకు బిఎన్ఎస్ మోటారు వాహనాల చట్టాలపై అవగాహన కల్పించిన షాద్ నగర్ ఏసిపి ఎన్ సిహెచ్ రంగస్వామి..





ప్రజావినికిడి,(షాద్ నగర్):

కొత్త చట్టాల ప్రకారం లైసెన్సు లేకుండా, ఇన్సూరెన్స్ లేకుండా, మద్యం త్రాగి వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైన డ్రైవర్ తో పాటుగా వాహన యజమానికి పదేళ్ళ జైలు శిక్ష ఉంటుందనీ షాద్ నగర్ షాద్ నగర్ ఏసిపి ఎన్ సిహెచ్ రంగస్వామి తెలిపారు. శనివారం పట్టణంలోని బుగ్గరెడ్డి పంక్షన్ హాల్ ఆవరణలో ఏసిపి రంగస్వామి అధ్వర్యంలో పట్టణం లోని ప్రైవేటు టాక్సి, ఆటో డ్రైవర్లకు కొత్తగా వచ్చిన బిఎన్ ఎస్ చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు పలు అంశాలపై సూచనలు సలహాలు తెలియజేశారు. వాహనాలకు సంబందించి ఇన్సూరెన్స్ ప్రాధాన్యత, ఇన్సూరెన్స్ వలన కలిగే ప్రయోజనాలు, అదేవిధంగా థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ప్రయోజనాల గురించి వారికి వివరించారు. కెపాసిటీకి మించి వాహనంలో అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా వ్యక్తులు తారసపడినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ విజయ్ కుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎంవిఐ వాసు,ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ప్రజల్లో బుల్డోజర్ భయం

**బాధితుల పక్షాన పోరాడేబాధ్యత బిజెపిదే**

**కాంగ్రెస్ రియల్ ఎస్టేట్వ్యాపారం ప్రక్షాళనతో**

**సమస్యలేదు..పేదల ఇళ్లుకూలగొట్టకండి**

**బిజెపి మూసీ నిద్రకార్యక్రమంలోకేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**సిఎం రేవంత్‌రెడ్డి సవాల్‌నుస్వీకరిస్తూ బస్తీల్లో బిజెపి**



హైదరాబాద్ ప్రజావినికిడి,:

మూసీ బాధితుల పక్షాన పోరాటం చేసే బాధ్యతను భారతీయ జనతా పార్టీ (బిజెపి) తీసుకుంటుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. హైడ్రా కారణంగా ప్రజలు తీవ్ర ఆందోళనగా ఉన్నారన్న ఆయన బాధితులకు భ రో సా కల్పించేందుకే తాము మూసీ నిద్ర చేపట్టామని వెల్లడించారు. హైడ్రా పే రుతో ఎప్పుడు ఏ బుల్డోజర్‌తో ఏ ఇల్లును కూలగొడతారో అనే భయంతో మూసీ పరీవాహక ప్రజలు తీవ్ర ఆందోళనతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేపట్ట వద్దనే వారు మూసీ నది పరివాహక ప్రాంతాల్లోని బస్తీల్లో బస చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విసిరిన సవాల్‌ను బిజెపి స్వీకరించింది. దీంతో మూసీ నది పరీవాహక ప్రాంతాల్లో బీజేపీ బస్తీ బస (నిద్ర) కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం బిజెపి నేతలు ప్రారంభించారు. సాయంత్రం 4 గంటల నుంచి ఆదివారం ఉదయం 9 గంటల వరకు 20 మంది బీజేపీ ముఖ్య నేతలు మూసీనది పరివాహక ప్రాంతాల్లోని పలు బస్తీల్లో బస చేయడం ప్రారంభించారు. వీరితో పాటు ఆయా ప్రాంతాల్లోని కార్పొరేటర్లు, స్థానిక నాయకులు 8 జిల్లాలకు సంబంధించి బిజెపి జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు. రాత్రి భోజనం, రాత్రి నిద్ర, మరుసటి రోజు అల్పాహారం ఆయా బస చేసిన ప్రాంతాల్లోనే చేస్తారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో ప్రజలతో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ వారికి తామున్నామనే మనోధైర్యం ఇచ్చే ప్రయత్నం బిజెపి చేస్తోంది. ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి నేతృత్వం వహించారు. కిషన్‌రెడ్డి అంబర్‌పేట్ నియోజకవర్గంలోని తులసీరాంనగర్ బస్తీలోని అంభోజి శంకరమ్మ నివాసంలో బస చేశారు. ఓల్డ్ మలక్‌పేట్‌లోని శాలివాహననగర్‌లో కె.లక్ష్మణ్, ఎల్బీ నగర్‌లోని ద్వారకాపురంలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, రాజేంద్రనగర్‌లోని హైదర్షాకోటలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఆఫ్జల్‌గంజ్‌లోని రెసిడెన్షియల్ హౌసింగ్ బస్తీలో బీబీ పాటిల్ బస చేశారు. ఈ సందర్భంగా అంబర్‌పేట్ నియోజకవర్గంలోని తులసీరాం నగర్‌లో రాత్రి బస్తీవాసులు, మూసీ బాధితులతో కలిసి కిషన్‌రెడ్డి చర్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు బిజెపి తరఫున భరోసా కల్పించేందుకు తాము బస్తీల్లో రాత్రి బస చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. మూసీ బాధితులకు న్యాయం జరగాలని తమ పార్టీ నాలుగు నెలలుగా పోరాటం చేస్తోందని స్థానికులకు తెలిపారు. బాధితులతో ఇప్పటికే ధర్నా కూడా నిర్వహించామని కేంద్రమంత్రి గుర్తు చేశారు. 'మూసీ ప్రక్షాళన చేయండి, కానీ పేదల ఇండ్లు కూలగొట్టకండి' అనే నినాదంతో మూసీ పరివాహక ప్రాంతంలో బిజెపి మూసీ నిద్ర కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మూసీ ప్రక్షాళన, %-% సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టి, మూసీ సుందరీకరణ చేస్తామంటే చూస్తూ ఊరుకోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆయన వెంట బీజేపీ %Challenges to% క్స్ పర్సన్ రాణి రుద్రమ, ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## హయత్ నగర్ బి.ఎన్.రెడ్డి నగర్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..

**ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.. పార్లమెంటు సభ్యుడుఈటల రాజేందర్..**





ప్రజావినికిడి,(ఎల్బీనగర్): హయత్ నగర్ అలాగే బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ల పరిధిలో దాదాపు 6 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ చే కలిసి శంకుస్థాపన అలాగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నవజీవన్ రెడ్డి,లచ్చిరెడ్డి,హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,భారస పార్టీ డివిజన్ల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,కటికరెడ్డి అరవింద్ రెడ్డి, పలువురు సీనియర్ నాయకులు,ఉద్యమకారులు,మహిళలు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## కుల గణనను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి..

**- షాద్ నగర్ కాంగ్రెస్ పట్టి సీనియర్ నాయకులు మహ్మద్ అలీ ఖాన్ బాబర్..**

**- ఫరూక్ నగర్ లో కులగనన సర్వే..**



ప్రజావినికిడి,(షాద్ నగర్): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సామాజిక,ఆర్థిక, విద్య,ఉద్యోగ, రాజకీయ కులాల సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని షాద్ నగర్ కాంగ్రెస్ పట్టి సీనియర్ నాయకులు మహ్మద్ అలీ ఖాన్ బాబర్ అన్నారు. శనివారం ఫరూక్ నగర్ లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో భాగంగా స్థానిక నేత మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ గృహంలో కులగనన సర్వే జరిగింది. సిబ్బందికి మహమ్మద్ అలీ ఖాన్ బాబార్ సహకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భాగ్యస్వా ములు కావాలన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలోనే కులగణనపై స్పష్టమైన ప్రకటన చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తు న్నారని పేర్కొన్నారు.

## బీజేపీ తెలంగాణ నిద్ర దీక్ష..





ప్రజావినికిడి,(కొత్తపేట): కొత్తపేట డివిజన్ మరియు చైతన్యపూరీ డివిజన్ మూసి పరివాహక ప్రాంతంలో ఇండ్ల బాధితులకు రక్షణగా,పేద ప్రజలకు అండగా,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధోరణికి వ్యతిరేకంగా బీజేపీ తెలంగాణ నిద్ర దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, జిల్లా అధ్యక్షుడు సమరంగా రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు నాయి కోటి పవన్ కుమార్, రంగ నరసింహ గుప్తా,బీజేపీ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మురికి నుంచి ప్రజలు విముక్తి పొందాలి

**మూసీ ప్రక్షాళనకు సహకరించండి**

**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



హైదరాబాద్,నవంబర్ 16:ప్రజావినికిడి,

మూసీ పునరుజ్జీవాన్ని అడ్డుకునేందుకే బీజేపీ బస్తీ నిద్రకు పలుపునిచ్చిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మూసీ వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. అక్కడి ప్రజలతో కలిసి నిద్రించి, వారితో భోజనం చేసి యోగక్షేమాలు తెలుసు కుని వస్తే తప్పు లేదని.. కానీ ప్రభుత్వం కార్యక్రమాలను అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవద్దన్నారు. ప్రధాని మోదీ సబర్మతి, గంగా రివర్ ఫ్రంట్ ప్రక్షాళన చేసినప్పుడు మీరు ఎలాగైతే సహకరించారో.. ఈరోజు మూసీ ప్రక్షాళనకు కూడా సహకరించాలని కోరారు. దక్షిణ భారతదేశాన్ని కూడా గుజరాత్ మోడల్ లాగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మురికి నుంచి ప్రజలు విముక్తి పొందాలన్నారు. మూసీపై బీఆర్ఎస్, బీజేపీ దోస్తీ నడుస్తోందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. 'కిషన్ రెడ్డి .. మా ఛాలెంజ్ ఒక నైట్ కాదు మూడు నెలలు. మూసీ అనేక వర్గాల సమస్య.. దశాబ్దాల నుంచి మూసీ కాలుష్యం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించాలి. దీనిపై బీజేపీ రాజకీయం చేయొద్దు. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్ల ను కేటాయిస్తున్నం. సబర్మతి కోసం మీ ప్రభుత్వం వేలాది మందిని ఖాళీ చేయించలేదా? ఢిల్లీలో ప్రధాని మోదీ ఇంటి ముందు కిషన్ రెడ్డి పడుకొని మూసీ ప్రక్షాళనకు నిధులు తీసుకురావాలని సూచించారు.

# శంషాబాద్ లో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే..

## అక్రమ నిర్మాణాలకు అడ్డాగా శంషాబాద్..

**బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ శాఖ పట్టించుకోరా.**

**మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి అక్రమ నిర్మాణాలే నిదర్శనం..**



ప్రజావినికిడి, (శంషాబాద్):నవంబర్ 16,

అక్రమ నిర్మాణాలకు అడ్డాగా శంషాబాద్ మారింది. శంషాబాద్ లో ఎక్కడ చూసినా భారీగా అక్రమ బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని ఇంత జరుగుతున్న మున్సిపల్ కమిషనర్ టిపిఓ కు కనిపించడం లేదా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శంషాబాద్ మున్సిపల్ పరిధిలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు మౌనం వహించడం పట్ల పలు అనుమానాలు కలుగుతున్నాయని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శంషాబాద్లో 111 జీవో ఉన్న నిబంధనలు విరుద్ధంగా భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి 6,7, 8 అంతస్తుల వరకు భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మునిసిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. భారీగా శంషాబాద్ లో 111 జీవో విరుద్ధంగా భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఎందుకు అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక




# దేశం కోసం మోదీతో కలిసి

## తప్పు చేయలేదు!అందుకే ధైర్యంగా నిలబడ్డాను

- ఏ కేసు లేకున్నా గత సర్కారు అరెస్టు చేసింది
- ఏపీలో మేం గెలుస్తామని ముందే ఊహించా
- సోషల్ సైకోలకు అడ్డుకట్ట వేయాల్సిందే
- లేదంటే భవిష్యత్తులో చాలా నష్టం
- దేశం కోసం మోదీతో కలిసి పనిచేస్తున్నాం
- సంకీర్ణంలో చిన్నచిన్న సమస్యలు మామూలే
- హిందూస్థాన్ టైమ్స్ సదస్సులో చంద్రబాబు

**గత వైసీపీ ప్రభుత్వంలో ఎలాంటి కేసు లేకున్నా, ఏ తప్పూ చేయకున్నా తనను అరెస్టు చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తప్పు చేయలేదన్న ధైర్యంతోనే బలంగా నిలబడ్డానన్నారు. గత ఎన్నికల్లో ఏపీలో కూటమి గెలుస్తుందని నూటికి నూరు శాతం ముందే ఊహించానని అన్నారు. ఓట్లు చీలిపోకూడదని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ముందుకు వచ్చారని, ఆ తర్వాత బీజేపీ కూడా కూటమిలో చేరిందని చెప్పారు. దేశ భవిష్యత్ కోసం ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి పనిచేస్తున్నామని వివరించారు.**



న్యూఢిల్లీ, నవంబర్ 16: ప్రజావినికిడి:
మోదీ హయాంలో భారతదేశం అగ్రరాజ్యంగా మారి తీరుతుందన్నారు. శనివారం ఢిల్లీలో హిందూస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో చంద్రబాబు మాట్లాడారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ తల్లి, చెల్లిపై ఆ పార్టీ నాయకులే సోషల్ మీడియాలో అత్యంత దారుణంగా, వారి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పోస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్‌లో తీరని నష్టం జరుగుతుందన్నారు. హిందూస్థాన్ టైమ్స్ నేషనల్ పొలిటికల్ ఎడిటర్ సునేత్రా చౌదరి అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు ఇచ్చిన సమాధానాలివి.

### జైలు జీవితం మనల్ని మార్చేస్తుందని చాలామంది అంటారు. మీరేమంటారు?

చంద్రబాబు: నా జీవిత కాలంలో మర్యాదల్ని, పద్ధతులను పాటించాను. చాలా క్రమశిక్షణతో ఉన్నా. ఎవరూ నన్ను వేలెత్తి చూపలేదు. కానీ, గత ప్రభుత్వంలో ఎలాంటి కేసు లేకుండా నన్ను అరెస్టు చేశారు. నా జీవితంలో ఇలాంటిది జరగకూడదని నేనెంత జాగ్రత్తగా ఉన్నా జరిగింది. నేను తప్పు చేయలేదు. అందుకే పూర్తి విశ్వాసంతో నిలబడ్డాను. 53 రోజుల జైలు జీవితాన్ని అదే ధైర్యంతో, విశ్వాసంతో గడిపాను. ఆంధ్రప్రదేశ్ లోనే కాదు 80 దేశాల్లో నాకు మద్దతుగా జనం రోడ్లపై నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ప్రజలు నాకు అండగా నిలిచారు. దీంతో మరింత శక్తి పుంజుకున్నా. **(మొదటి పేజీ తరువాయి)**
జాతీయ స్థాయిలో నరేంద్ర మోదీ నాయకత్వం వల్ల ఎన్డీయే విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లో అదనంగా మాకు తోడ్పడింది. గత ప్రభుత్వం పట్ల ప్రజలు పూర్తిగా నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఓట్లు చీలిపోకూడదని ముందుకు వచ్చారు. ఆ తర్వాత బీజేపీ కూడా చేరింది. మూడు పార్టీలు చేరడం వల్ల ప్రజలకు విశ్వాసం పెరిగింది. 93 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓటు శాతంతో మేము విజయం సాధించాం. ప్రజలు చాలా తెలివైనవారు. అన్నీ గమనిస్తారు. సరైన సమయంలో తీర్పు ప్రకటిస్తారు. ఏపీలో అదే జరిగింది.

### బీజేపీ240 సీట్లకే పరిమితమవుతుందని ఊహించారా?

బీజేపీకి పూర్తి మెజారిటీ వస్తుందని మేము అనుకున్నాం. ఆంధ్రప్రదేశ్ గురించి మాకు పూర్తి స్పష్టత ఉన్నది. ఏకపక్ష ఎన్నికలు జరుగుతాయని అందరూ ఊహించారు.

### పవన్ కల్యాణ్ కొంత విమర్శనాత్మకంగా మాట్లాడుతున్నట్లుంది! సంకీర్ణ ధర్మం అంటే ఏమిటి?

చంద్రబాబు: ఒక కుటుంబంలో ఎప్పుడూ ఇలాంటివి ఉంటాయి. ఒకరు మరొకరిని ఎలా గౌరవించుకుంటారన్నది ముఖ్యం. రాజకీయాల్లో కూడా ఇవే సూత్రాలు వర్తిస్తాయి. కొన్నిసార్లు కొందరు వేరుగా స్పందిస్తారు. ఏదో ఒక సమాచారం ఆధారంగా మాట్లాడతారు. కానీ మాట్లాడుకుంటే అన్నీ పరిష్కారమవుతాయి. అదే మేము చేస్తున్నాం.

### తమిళనాడు సీఎం స్టాలిన్‌లాగే మీరు కూడా మరింతమంది పిల్లలను కనాలని పిలుపునిచ్చారు. దక్షిణాదిన ఎంత మంది పిల్లలుండాలి?

చంద్రబాబు: గతంలో నేను బ్రేక్ సైలెన్స్-టాక్ ఎబౌట్ ఎయిడ్స్ అనే నినాదాన్ని ఇచ్చాను. ఇప్పుడు బ్రేక్ సైలెన్స్-టాక్ ఎబౌట్ పాపులేషన్ మేనేజ్మెంట్ అని పిలుపునిస్తున్నాను. యూరప్ దేశాలతో పాటు చైనా, జపాన్ సహా అనేక ప్రపంచ దేశాల్లో వయోధికులు ఎక్కువై పోయారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలలో ఈ సమస్య ప్రారంభమైంది. 1950లో ఫెర్టిలిటీ రేటు 5.6-6 వరకు ఉండేది. ఇప్పుడు 1.6 మాత్రమే. ఇది ఇంకా తగ్గితే జపాన్, చైనా మాదిరి మన దగ్గర సమస్య మొదలవుతుంది. అందుకే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌ను ప్రమోట్ చేయాలనుకుంటున్నాను. అలా చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరు.

# చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు కన్నుమూత



హైదరాబాద్,నవంబర్ 16ప్రజావినికిడి
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు నేడు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా . అనారోగ్యంతో బాధపడుతున్నారు.. దీంతో హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో గత వారం రోజుల నుంచి చికిత్స పొందుతున్నారు. ఈరోజు ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత విషమించింది. దీంతో కొద్దిసేపటి క్రితం ఆయన మరణించారు. నారా రామ్మూర్తినాయుడు 1952లో నారా కర్జూరనాయుడు, అమ్మణమ్మ దంపతుల రెండో సంతానంగా జన్మించారు. రామ్మూర్తి నాయుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిలో ఒకరు హీరో రోహిత్ కాగా.. మరొకరు నారా గిరీష్. రామ్మూర్తి నాయుడు 1994లో చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత అనారోగ్య కారణాల దృష్ట్యా రాజకీయాలకు దూరమై ఇంటికే పరిమితమయ్యారు రామ్మూర్తి నాయుడు.కాగా, మరణించిన సమయంలో రామ్మూర్తి నాయుడు కుమారుడు నారా రోహిత్ , చంద్రబాబు నాయుడు కుమారుడు లోకేష్ అక్కడే ఉన్నారు. నేటి ఉదయమే తన చిన్నాన్న ఆరోగ్య పరిస్థితి విషమించిందన్న సమాచారంతో ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్ని అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకుని ఏపీ అసెంబ్లీ నుంచి హుటాహుటిన హైదరాబాద్ కు బయలుదేరారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ఆయన విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు.. అనంతరం అయన అక్కడ నుంచే నేరుగా ఏఐజి హాస్పటల్ కు వెళ్లారు.ప్రస్తుతం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. అక్కడ నుంచి ఆయన మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి నేడు వెళ్లవలసి ఉంది.. సోదరుడి మరణ వార్త తెలియడంతో అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుని ఢిల్లీ నేరుగా విమ్మానంలో హైదరాబాద్ కు చంద్రబాబు బయలుదేరనున్నారు.

# మూసీ ప్రక్షాళన చేయండి..
# కానీ పేదల ఇండ్లు కూలగొట్టకండి!

**కాంగ్రెస్ పార్టీ కర్కశ పాలనలో పేదలకు గూడు - నీడా దూరమవుతుంది**

**పేదల ఇండ్లు పడగొట్టి, బడాబాబులకు ఆ స్థలాలను అందచేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర**

**మూసి బాధితుల కొరకై ఒకరోజు నిద్ర కార్యక్రమం..**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి..**





ప్రజావినికిడి,(రాజేంద్రనగర్):
నియోజకవర్గం అత్తాపూర్ హైదర్గూడా హైదర్ షాకోట్ ప్రాంతాలలో మూసి బాధితుల కొరకై ఒకరోజు నిద్ర కార్యక్రమంలో భాగంగా కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, ప్రేమేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క కొమరన్న,అంజన్ కుమార్,మూసి పరిసర ప్రాంతాల్లోని బాధితులకు ఇంటింటికి వెళ్లి భరోసా ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పనులు పక్కనపెట్టి రేవంత్ రెడ్డి ముసి ప్రాంతంలో బస చేసి నిద్ర చేసి రండి అని చెప్పడం దానికి దీటుగా ప్రజలకు భరోసా కనిపిస్తూ బిజెపి నాయకులు అందరూ కలిసి పరిసర ప్రాంతాలలో బస చేస్తూ మూసీ ప్రక్షాళన చేయండి, కానీ పేదల ఇండ్లు కూలగొట్టకండికాంగ్రెస్ పార్టీ కర్కశ పాలనలో పేదలకు గూడు - నీడా దూరమవుతుంది.మూసీ ప్రక్షాళన సుందరీకరణ పేరుతో పేదల ఇండ్లు పడగొట్టి, బడాబాబులకు ఆ జాగాలను అందచేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోంది.రేవంత్ రెడ్డి సవాలుకు బదులుగా మూసీ పరివాహక ప్రాంతాలలో నివాసముంటున్న బాధితుల ఇండ్లల్లో, వారితో పాటు మమేకమై జీవించి.. వారికి అండగా బిజెపి ఉందని భరోసానిచ్చేందుకే బిజెపి మూసీ నిద్ర కార్యక్రమం చేపట్టింది అని తెలిపారు.

# హైదరాబాదులో నటి కస్తూరి అరెస్ట్

**ఇటీవల తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కస్తూరి**

**ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు**

**చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చిన ప్రత్యేక పోలీసు బృందం**



హైదరాబాద్,నవంబర్ 16:
ప్రజావినికిడి
తమిళనాడులో స్థిరపడిన తెలుగు ప్రజలపై తీవ్ర విమర్శలు చేసిన సినీ నటి కస్తూరిని చెన్నై పోలీసులు నేడు హైదరాబాదులో అరెస్ట్ చేశారు. 300 ఏళ్ల కిందట తమిళనాడు రాజుల అంతఃపురాల్లో స్త్రీలకు సేవ చేసేందుకు వచ్చిన తెలుగు ప్రజలు ఇప్పుడు తమదే తమిళ జాతి అని చెప్పుకుంటున్నారని కస్తూరి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దాంతో కస్తూరిపై తమిళనాడులో పలు చోట్ల కేసులు నమోదయ్యాయి. కస్తూరి క్షమాపణలు చెప్పినప్పటికీ తమిళనాడులో స్థిరపడిన తెలుగువారిలో ఆగ్రహజ్వాలలు చల్లారలేదు. అటు, కస్తూరి ముందస్తు బెయిల్ పిటిషన్ ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో, పరారీలో ఉన్న కస్తూరిని హైదరాబాదులోని నార్సింగిలో చెన్నై ఎగ్మోర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇవాళ ఆమె కోసం చెన్నై నుంచి ప్రత్యేక పోలీసు బృందం హైదరాబాద్ వచ్చింది. కస్తూరిని అరెస్ట్ చేసిన అనంతరం ఆమెను చెన్నై తరలిస్తున్నారు.

# ఇండియా కూటమికి ఓటేయాలని కోరే ముస్లిం సంస్థలపై చర్యలు తీసుకోండి

దిల్లీ: ప్రజావినికిడి
మహారాష్ట్ర, ఝూర?ండ్‌లలో ఎన్నికల వాతావరణాన్ని దెబ్బతీసేందుకు కొన్ని ముస్లిం సంస్థలు ప్రయత్నిస్తున్నాయని, మతప్రాతిపదికన 'ఇండియా' కూటమికి ఓటు వేయాలని తమ మతస్థులను కోరుతున్నాయని భాజపా ఆరోపించింది.దీనిపై ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. శనివారం దిల్లీలోని పార్టీ కార్యాలయంలో భాజపా జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా విలేకరులతో మాట్లాడారు. 'మహారాష్ట్ర ఎన్నికల్లో 269 అసెంబ్లీ స్థానాల్లో మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ)కు మద్దతివ్వాలని, మరికొన్ని స్థానాల్లో భాజపాయేతర పార్టీలను గెలిపించాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు నిర్వాహకుడు మౌలానా సజ్జద్ నోమాని తన మతస్థులను అభ్యర్థించారు. మరోవైపు, ఝూర?ండ్‌లో కాంగ్రెస్-జేఎంఎం-ఆర్జేడీ-సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ కూటమిని గెలిపించాలని జమియత్ ఉలేమ-ఇ-హింద్‌కు చెందిన లోహర్‌దగా యూనిట్ సైతం ముస్లింలను కోరింది. ఇది 'ఓట్ జిహాద్' కిందకే వస్తుంది. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు గ్రహించి, ఆయా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి' అని భాటియా కోరారు.

### పరస్పర ఫిర్యాదులపై వివరణ ఇవ్వండి: ఈసీ

మహారాష్ట్ర, ఝూర?ండ్‌లలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ ఇరుపార్టీలు పరస్పరం దాఖలు చేసుకున్న ఫిర్యాదులపై వివరణ ఇవ్వాలని భాజపా, కాంగ్రెస్‌లను ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ మేరకు భాజపా అధ్యక్షుడు జె.పి.నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు వేర్వేరుగా లేఖలు రాసింది. సోమవారంలోగా తమ స్పందనలను తెలియజేయాలని కోరింది.

# తొలిసారిగా స్పేస్ ఎక్స్ పై ఆధారపడుతున్న ఇస్రో....!

హైదరాబాద్,నవంబర్ 16:ప్రజావినికిడి
గత కొన్నేళ్లలో అంతరిక్ష రంగంలో ఎంతో పురోగతి సాధించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో... ఆశ్చర్యకరంగా ఎలాన్ మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్ సంస్థ ద్వారా ఓ ఉపగ్రహాన్ని రోదసిలోకి పంపాలని నిర్ణయించింది. ఇతర దేశాలకు చెందిన శాటిలైట్లను అంతరిక్షంలోకి పంపిస్తూ భారీగా ఆర్జిస్తున్న ఇస్రో... ఇప్పుడు స్పేస్ ఎక్స్ ద్వారా తన శాటిలైట్ ను రోదసిలోకి పంపించడం వెనుక బలమైన కారణమే ఉంది. ఇస్రో ఇప్పటిదాకా భారీ సైజు ఉండే ఉపగ్రహాలను తన బాహుబలి రాకెట్ మార్క్-3 ద్వారా రోదసిలోకి పంపిస్తోంది. అయితే మార్క్-3 రాకెట్ 4,000 కిలోల బరువున్న శాటిలైట్లను మాత్రమే భూస్థిర బదిలీ కక్ష్యలోకి ప్రవేశపెట్టగలదు. ఇస్రో రూపొందించిన తాజా కమ్యూనికేషన్ శాటిలైట్ జీశాట్-ఎన్2 (%+ూాు-చీ%2) బరువు 4,700 కిలోలు. ఈ కారణంతోనే ఇస్రో స్పేస్ ఎక్స్ పై ఆధారపడుతోంది. స్పేస్ ఎక్స్ కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ త్వరలోనే జీశాట్-ఎన్2 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి మోసుకెళ్లనుంది. స్పేస్ ఎక్స్ కు చెందిన రాకెట్ ను ఉపయోగించుకుని ఇస్రో చేపడుతున్న మొదటి వాణిజ్యపరమైన ఉపగ్రహ ప్రయోగం ఇదే. కాగా, జీశాట్-ఎన్2 శాటిలైట్ ద్వారా... విమానాల్లో ఇంటర్నెట్ సేవలు అందించడానికి వీలుపడుతుంది. అంతేకాదు, భారతదేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా ఇంటర్నెట్ విస్తరణ సాధ్యపడుతుంది.





# ప్రొడ్యూసర్ మారాడు.. అ నిర్మాణ సంస్థకే ఎందుకిలా

ఈ ఏడాది రిలీజైన 'హనుమాన్' సినిమా బాక్సాఫీస్ వద్ద ఎంత సంచలన విజయం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రూ. 40 కోట్లతో రూపొందించిన ఈ సినిమా దేశవ్యాప్తంగా దాదాపు రూ.350 కోట్లు కొల్లగొట్టింది. ఈ సినిమాని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిరంజన్ రెడ్డి నిర్మించారు. అయితే ఈ సినిమా రెండో పార్ట్ కి నిర్మాత మారిపోయారు. ఇక నిరంజన్ రెడ్డి నిర్మిద్దామనుకున్న ఇంకో ప్రాజెక్ట్ కూడా వేరే నిర్మాణ సంస్థ చేతిలోకి వెళ్ళింది. ఇంతకీ అ సినిమా ఏంటి? ఎం జరుగుతుందంటే..

ఇండస్ట్రీలోకి ఎంటర్ అయినా తక్కువ కాలంలోనే గేమ్ ఛేంజింగ్ నిర్మాణ సంస్థగా పేరు తెచ్చుకుంది 'ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్'. హనుమాన్‌తో బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకున్న ఈ బ్యానర్ పార్ట్ 2ని మాత్రం 'మైత్రి మూవీ మేకర్స్'కి వదిలేసింది. తాజాగా నితిన్ హీరోగా విక్రమ్ కుమార్ డైరెక్షన్‌లో వస్తున్న ఓ సినిమాని వదిలేసుకుంది. దీంతో ఆ సినిమాని 'యువీ క్రియేషన్స్' సొంతం చేసుకుంది. ఇక నిరంజన్ రెడ్డి ప్రస్తుతం సాయి దుర్గ తేజ్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ 'SDT18' ని నిర్మిస్తున్నారు. ఇక ప్రస్తుతం నితిన్.. వెంకీ కుడుములు దర్శకత్వంలో తెరకెక్కిన రాబిన్ హుడ్ సినిమా రిలీజ్ కి సిద్ధంగా ఉంది. ఆయన నెక్స్ట్ వేణు శ్రీరామ్ డైరెక్షన్ లో నటిస్తున్నా 'తమ్ముడు' సినిమా మహా శివరాత్రికి రిలీజ్ కానుంది. అనంతరం వేణు యేల్దండి రూపొందిస్తున్న 'ఎల్లమ్మ' సినిమాతో పాటు విక్రమ్ కుమార్ సినిమా సమాంతరంగా షూటింగ్ జరుపుకోనుంది.




# నాగ చైతన్యతో మరోసారి జత కట్టనున్న బుట్టబొమ్మ.!

స్టార్ హీరో అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం ఒక సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. గతేడాది కస్టడీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చైతూ భారీ డిజాస్టర్‌ను అందుకున్నాడు. ఇక ప్రస్తుతం అతడి ఆశలన్ని తండేల్ చిత్రంపైనే ఉన్నాయి. కార్తికేయ 2 ఫేం చందూ మొండేటి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తుండగా.. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం నాగ చైతన్య విరుపాక్ష దర్శకుడితో ఒక సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. సాయి ధరమ్ తేజ్‌కి విరుపాక్ష లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు కార్తీక్ వర్మ దర్శకత్వంలో చైతూ ఓ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో కథానాయికగా పూజా హెగ్డేను తీసుకోనున్నారని టాక్ నడుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే దాదాపు 10 ఏండ్ల తర్వాత వీరిద్దరి మళ్లి కలిసి నటించనున్నారు. ఇంతకుముందు వీరిద్దరు కలిసి 'ఒక లైలా కోసం' అనే సినిమా చేశారు. 2014లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి హిట్ అందుకుంది.

# ధనుష్.. ఎందుకంత అసూయ'

## నయనతార హాట్ కామెంట్స్

సౌతిండియా లేడి సూపర్ స్టార్ 'నయనతార' స్టార్ హీరో ధనుష్‌పై విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా వేదికగా ఆమె ధనుష్‌కి బహిరంగ లేఖ రాశారు. ధనుష్ వ్యక్తిత్వాన్ని టార్గెట్ చేస్తూ ఆమె తీవ్ర విమర్శలు చేశారు. "ఫ్యాన్స్‌కి సినిమా వేదికలపై నీతులు చెప్పే నీకు.. మిగతా తోటి ఆర్టిస్ట్‌తో ఎలా నడుచుకోవాలో తెలీదా" అంటూ మండిపడ్డారు. ఒక డాక్యుమెంటరీ రైట్స్ విషయంలో మొదలైన వీరిద్దరూ గొడవ ఇప్పుడు బహిరంగంగా రచ్చ చేస్తోంది. ఇంతకీ ఏమైందంటే.. 2015లో 'నానుమ్ రౌడీ ధాన్'(నేను రౌడీనే) అనే చిత్రాన్ని నయనతార, విగ్నేష్ జంటగా ధనుష్ నిర్మించారు. ఈ సినిమాతోనే ప్రేమలో పడ్డ నయనతార, విగ్నేష్ ఘనంగా పెళ్లి కూడా చేసుకున్నారు. ఈ పెళ్లిని డాక్యుమెంటరిగా చిత్రీకరించి నెట్‌ఫ్లిక్స్‌లో ఎప్పుడో



విడుదల చేయాల్సి ఉంది. కానీ.. తీవ్ర ఆలస్యం అయ్యింది. దీనికి ప్రధాన కారణం ధనుష్ అని తెలుస్తోంది. ఈ డాక్యుమెంటరీలో నయనతార జీవితంలో ఎంతో ప్రధానమైన 'నానుమ్ రౌడీ ధాన్' సినిమా క్లిప్స్, లిరిక్స్ వాడుకునేందుకు ధనుష్ నిరాకరించాడు. అలాగే ఈ డాక్యుమెంటరీ ట్రైలర్‌లో సినిమాలోని 3 సెకన్ల విజువల్స్ వాడుకున్నందుకు ధనుష్ రూ. 10 కోట్లు డిమాండ్ చేశాడట. దీంతో ఆమె ధనుష్‌పై తీవ్రంగా ఫైర్ అయ్యింది.

# పుష్ప 2 ప్రమోషన్స్ కోసం రూ.150 కోట్లు

'పుష్ప ది రూల్' చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమయ్యారు ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ రష్మిక మందన్నా కథానాయికగా సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ప్రమోషన్స్‌లో జోరు పెంచేందుకు మూవీ మేకర్స్ సిద్ధమయ్యారు. ఈ ప్రమోషన్స్ కోసం పుష్ప 2 టీమ్ ఖర్చుచేయబోయే డబ్బుతో మరో పాన్ ఇండియన్ సినిమానే నిర్మించొచ్చు. ఎన్ని కోట్లు ఖర్చు పెడుతున్నారో తెలుసా.. ఈ సినిమా ప్రమోషన్స్ కేవలం నిర్మాణ సంస్థ 'మైత్రి మూవీ మేకర్స్'మాత్రమే చూసుకోవడం లేదు. పుష్ప రాజ్ కోసం పలు కార్పొరేట్ సంస్థలు కూడా బరిలోకి దిగాయి. దేశవ్యాప్తంగా పుష్ప సినిమా క్రియేట్ చేసిన సంచలనాన్ని దృష్టిలో పెట్టుకొని 'పుష్ప 2' సినిమాని జోరుగా ప్రచారం చేసేందుకు సిద్ధమయ్యారు. దీనికోసం ఏకంగా రూ.150 కోట్లు ఖర్చుపెట్టనున్నారు. పలు బ్రాండ్‌లు ఈ సినిమాని ప్రమోట్ చేయనున్నాయి. ప్రతి సిటీలోను పుష్ప హోర్డింగ్స్ కనిపించేలా ప్లాన్ చేశారు. భాషతో సంబంధం లేకుండా ఏ ఛానల్ ఓపెన్ చేసిన పుష్పనే కనిపించనున్నాడు. ఇక 2021లో రిలీజైన 'పుష్ప' సినిమా కోసం ఎలాంటి ప్రమోషన్స్ చేయని విషయం తెలిసిందే. ఎలాంటి ప్రమోషన్స్ లేకుండానే నార్త్ మార్కెట్‌ని కూడా షేక్ చేసిన క్రెడిట్ ఆ సినిమాకే చెందుతుంది. అయితే 'పుష్ప 2' చివరి క్షణం వరకు షూటింగ్ జరుపుకుంటున్న సందర్భంగా మేకర్స్ ఇలా భారీ ప్రమోషన్స్ ప్లాన్ చేశారు. త్వరలోనే ఈ చిత్ర ప్రమోషన్స్‌ను పాట్నా, కలకత్తా, చెన్నయ్, కొచ్చి, బెంగళూరు, ముంబయ్, హైదరాబాద్‌లో మాసివ్‌గా నిర్వహించబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా తెలియజేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే 'పుష్ప-2 ది రూల్' చిత్ర ట్రైలర్ లాంచ్‌ను ఈ నెల 17న బిగ్గెస్ట్ ఈవెంట్ ఫర్ ఇండియన్ బిగ్గెస్ట్ ఫిలింగా పాట్నాలో అత్యంత గ్రాండ్‌గా నిర్వహించబోతున్నారు. 17 నవంబర్ రోజు సాయంత్రం 6 గంటల 03 నిమిషాలకు ట్రైలర్ విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు.




# రూ. 50 కోట్ల క్లబ్‌లోకి 'క'

దీపావళికి థియేటర్లలోకి వచ్చిన 'క'.. డే 1 నుండి పాజిటివ్ టాక్‌తో రన్ అవుతూ.. కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. థ్రిల్లర్ జానర్‌లో ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చి ఘన విజయాన్ని అందుకుందీ చిత్రం. దీపావళి బాక్సాఫీస్ రేసులో విన్నర్‌గా నిలిచిన ఈ సినిమా ఇప్పుడు రూ. 50 కోట్ల క్లబ్‌లోకి సైతం చేసి.. సక్సెస్‌కు కొలమానంగా నిలిచింది. ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా 50 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించినట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. బ్లాక్‌బస్టర్ సక్సెస్‌తో సెకండ్ వీక్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం థర్డ్ వీక్‌కి చేరుకుని.. థర్డ్ వీక్‌లోనూ విజయవంతంగా ప్రదర్శింపబడుతుండటం విశేషం. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ 'క' సినిమాకు ఇప్పటికీ మంచి వసూళ్లు వస్తున్నాయని మేకర్స్ చెబుతున్నారు. సినిమా బాగుంటే ప్రేక్షకులు ఎప్పుడైనా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆదరిస్తారని చెప్పేందుకు కిరణ్ అబ్బవరం 'క' ది బెస్ట్ ఎగ్జాంపుల్ అనేగా బాక్సాఫీస్ వద్ద టాక్‌ని రాబట్టుకుంటోంది. కిరణ్ అబ్బవరం డిఫరెంట్ పాత్రలో నటించిన ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్లుగా నటించారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో ఈ చిత్రాన్ని నిర్మించారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ ఈ సినిమాతో తమ ప్రతిభ నిరూపించుకున్నారు. ఈ సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేయగా.. ఈ నెల 22న మలయాళంలో స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిలింస్‌పై రిలీజ్ చేయబోతున్నారు. త్వరలోనే ఇతర భాషలలోనూ ఈ సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ సక్సెస్‌తో టీమ్ అంతా ఆనందంగా ఉంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613